క్లుప్తంగా

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని సూర్య గిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ప్రీతియైన మంగళవారం రోజున భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు భక్తులు బోనాలుచేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. భక్తులకు ఆలయ ఆవరణలో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పాలక మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



కార్పొరేషన్ భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని దావుత్‌ఖాన్‌గూడలో నిర్మించిన నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు చివరిదశకు చేరాయి. ఈమేరకు మంగళవారం కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ సుమన్‌రావు ఇంటీరియల్ పనులను పరిశీలించారు. త్వరలో మంత్రుల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరుగుతాయని కమిషనర్ వెల్లడించారు. వారి వెంట ఏఈఈ వినీల్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

దళితులందరికీ రూ.10 లక్షలు ఇవ్వాలి

సాయిరెడ్డిగూడ దళితులు



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దళితులు

కందుకూరు: దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ వాసులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తమ గ్రామంలో కేవలంలో బీఆర్‌ఎస్‌కు చెందిన కొంత మందికే ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులను సంప్రదిస్తే సమాధానం కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు మండల సత్యనారాయణ, ఎడ్ల యాదమ్మ, పంది కలమ్మ, కమాన్, గోపమ్మ, ఆండాలు, గురువమ్మ, కృష్ణయ్య, రాంచంద్రి, పంది కృష్ణయ్య, మండల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ హాకీ టోర్నమెంట్ సొసైటీ అధ్యక్షుడిగా భర్వాని

నాగోలు: జవహర్‌లాల్ నెహ్రూ హాకీ టోర్నమెంట్ సొసైటీ అధ్యక్షుడిగా నాగోలుకు చెందిన యష్ భర్వాని నియమితులయ్యారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. యష్ భర్వాని నగరంలో ఉన్న గూంచా గ్రూప్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. రెండేళ్ల పాటు సొసైటీకి అధ్యక్షుడిగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ లాల్ నెహ్రూ హాకీ టోర్నమెంట్ సొసైటీని భారత మొదటి ప్రధాని పండిల్ జవహర్ లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం హాకీ జాతీయ గ్రేమ్‌ను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేశారన్నారు.

ఆరు నెలలుగా తాగునీరు వృథా



రోడ్డుపై పారుతున్న తాగునీరు

- రోడ్డుపై పారుతున్న 'భగీరథ' జలాలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

కందుకూరు: మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకై తాగునీరు రోడ్డుపై పారుతోంది. సమస్య ఏర్పడి ఆరు నెలలకు పైగా అవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో స్థానికులతో పాటుగా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

రాకపోకలు సాగిస్తున్నా..

హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై కందుకూరు చౌరస్తాలో రెండు చోట్ల మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకులు ఏర్పడ్డాయి. దీంతో తాగునీరు రోడ్డుపై వృథాగా పారుతోంది. రోడ్లన్నీ బురదయమంగా మారి స్థానికులు, వ్యాపారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో పాటు మండల, డివిజన్ కేంద్రం కావడంతో నిత్యం అక్కడికి ఇతర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి పోతుంటారు. పాదచారులకూ ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డుపై నుంచి వాహనాలు వెళ్లే క్రమంలో బురద చిందడం, లీకైన నీటి మీద నుంచే దాటి షాపులకు వెళ్లాల్సి రావడంతో అక్కడికి వచ్చిన వారికి అవస్థలు తప్పడంలేదు. నిత్యం అధికారులు ఆ రహదారి మీద నుంచే రాకపోకలు సాగిస్తున్నా తమకు పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకేజీ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



ఆరు నెలలకు పైగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకై తాగునీరు వృథాగా పారుతుంది. దీంతో రహదారిపై నడవడంతో పాటు షాపులోకి వచ్చిపోయే వారికి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలి.

– ఎ.యాదగిరిగౌడ్, వ్యాపారి, కందుకూరు చౌరస్తా

మరమ్మతులు చేయిస్తాం

గతంలో అదే ప్రాంతంలో ఒకసారి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించాం. మళ్లీ లీకైనట్లు ఇప్పుడే తెలిసింది. మా సిబ్బందిని పంపించి పరిశీలిస్తాం. నేషనల్ హైవే అధికారుల నుంచి అనుమతులు తీసుకుని రహదారి తవ్వి మరమ్మతులు చేయిస్తాం.

– ప్రియాంక, డీఈఈ, మిషన్ భగీరథ

మంత్రి సహకారంతో డివిజన్ అభివృద్ధి

బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్

బడంగ్‌పేట్: మంత్రి సబితారెడ్డి సహకారంతో కార్పొరేషన్ అభివృద్ధిలో దూసుకుపోతోందని బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్ అన్నారు. మంగళవారం ఆయన 28వ డివిజన్‌లోని శ్రీనిలయ టౌన్‌షిప్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రూ.2.5 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గాంధీనగర్ చౌరస్తా నుంచి 9 హిల్స్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, శ్రీమారుతినగర్, సప్తగిరి కాలనీల మీదుగా శ్రీనిలయ, లిబ్రా, జనప్రియా, వసంత్‌విహార్, చంద్ర విహార్ తదితర కాలనీలల్లో అండర్‌డ్రైనేజీ, సీసీ, బీటీ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డికి అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అర్జున్

ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ 28వ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్, మారుతినగర్ కాలనీ అధ్యక్షుడు నరేశ్, తిరుపతయ్య, వేణు, సత్యనారాయణ, మాధవిలత, బబిత, పవన్‌కుమార్, అరుణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమ్మెలు



సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు



భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

డిమాండ్ నెరవేర్చాలని అంగన్‌వాడీ, ఆశ,మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

కందుకూరు: సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మంగళవారం సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం తమను క్రమబద్ధీకరించి, ఈఎస్‌ఐ, పీఎఫ్, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించపోతే ఈనెల 5న ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి తమ నిరసన తెలుపుతామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుమతి, కవిత, స్వప్న, రాధిక, సువర్ణ, సుజాత, దేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని 'ఆశ'లు

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ఆశ వర్కర్లు మండల కార్యాలయం ఆవరణంలో చేపట్టిన సమ్మె మంగళవారంతో ఎనిమిది రోజులకు చేరాయి. సమ్మెలో భాగంగా ఆశలు కళ్లకు గంతలు కట్టుకుని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు మాట్లాడుతూ... గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్న ఆశ వర్కర్ల సేవలను గుర్తించి వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. నెలకు రూ.18 వేల చొప్పున వేతనం అందించి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు లక్ష్మీదేవి, వెంకటమ్మ, జయసుధ, శారద, లావణ్య, సుగుణ, అనిత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి రూ.15 చొప్పున చెల్లించాలి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కార్యాలయాల ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారంతో 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ విద్యార్థిపై రూ.15 చొప్పున డబ్బులు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్‌ఐ, పీఎఫ్‌తో పాటు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజనం వండే ప్రదేశంలో వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ప్రభావతి, గీత, మంగ, అంజమ్మ, అలివేలు, లక్ష్మమ్మ, రాములమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రైతుల కలను నెరవేర్చిన ప్రధాని

కార్పొరేటర్ శ్రీవాణి

హుడాకాంప్లెక్స్: జాతీయ పసుపు బోర్డును తెలంగాణకు కేటాయించి రైతుల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని నరేంద్రమోదీకి సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆమె ఇందూరులో జరిగే జనగర్జన సభకు కార్యకర్తలతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో బీజేపీ హవా కొనసాగుతోందని, మోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందన్నారు. ఆమె వెంట వెళ్లిన వారిలో నర్సింహారెడ్డి, సురేశ్ తదితరులున్నారు.

ఘనంగా నిమజ్జనం

కందుకూరు: మండల కేంద్రంలోని 9వ వార్డులో చిన్నారులతో పూజలందుకున్న బొజ్జ గణపయ్యను మంగళవారం సాయంత్రం డప్పువాయిద్యాలు, నృత్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. లడ్డూకు లాటరీ నిర్వహించగా కందుకూరుకు చెందిన ప్రవీణ్ దక్కించుకున్నాడు.

మహేశ్వరం గులాబీ జెండాదే..

మంత్రి సబితారెడ్డి



సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఆకన్‌పల్లి వాసులు

మహేశ్వరం: ఎవరెన్ని కుట్రలు పన్నినా మహేశ్వరం గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని మంత్రి సబితారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆకన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నగరంలోని మంత్రి నివాసంలో బీఆర్‌ఎస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు ఇతర పార్టీల నుండి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపునిచ్చి గౌరవిస్తామన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో కాంగ్రెస్ వార్డు సభ్యులు మైసమ్మ, రజిత, నాయకులు సామయ్య, కుమార్, సుదర్శన్, శంకరమ్మ, బాల్‌రాజ్, నారాయణ, ప్రభాకర్, సురేష్, మహిపాల్, సుదర్శన్, కుమార్, నవీన్‌లున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు నాయక్, ఆకన్‌పల్లి సర్పంచ్ యాదయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సంజీవ, కుమార్, పెంటారెడ్డి, సంతోష్, జంగయ్య, యాదయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

వనస్థలిపురం: తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంనర్సింహాగౌడ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చింతలకుంట సమీపంలోని శ్రీనిలయం ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంనర్సింహాగౌడ్ మాట్లాడుతూ, ఉద్యమకారుల సంక్షేమం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రాధాన్యతా అంశంగా చేర్చాలని కోరారు. ఎల్‌బీనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, పాత మలక్‌పేట నియోజకవర్గాల మలిదశ ఉద్యమకారుల సంక్షేమం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు, హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని తెలంగాణ వెంకన్న విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర కన్వీనర్ బీరెల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి అధిక నిధులు

జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్



యూజీడీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఈట గణేశ్

నందిగామ: బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. మండల పరిధిలోని నర్సప్పగూడలో రూ.2లక్షల ఎంపీపీ నిధులతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ.. గ్రామాలు పట్టణాలకు తీసిపోకుండా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు అశోక్ కుమార్, ఎంపీపీ ప్రియాంక, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు అశోక్, రాజ్ గోపాల్, ఎంపీటీసీ సభ్యురాలు కలమ్మ, ఉప సర్పంచ్ కాట్న శేఖర్, నాయకులు సుదర్శన్ గౌడ్, గోవిందు శేఖర్, జంగిలి కుమార్, యాదగిరి, ఏఎంసీ డైరెక్టర్ యాదయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహా, గొర్లపల్లి విజయ్ కుమార్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి సేవా సంఘం నూతన కమిటీ



నూతన కమిటీ సభ్యులు

మీర్‌పేట: గాయత్రి సేవా సంఘం మీర్‌పేట కార్పొరేషన్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎన్‌టీఆర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీతంరాజు శివరామ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఆకెళ్ల వెంకట సత్యనారాయణ మూర్తి, రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా శుద్దపల్లి శ్రీనివాస ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా మంత్రిప్రగడ వెంకట కృష్ణారావు, అందుకూరి వంశీకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా చల్లపల్లి శివరామకృష్ణ శర్మ, కోశాధికారిగా సత్యసూర్య బాపిరాజు ఎన్నికయ్యారు. అనంతరం 10 మంది పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు.